# April -2024

**రేణిగుంట, న్యూస్‌టుడే:** వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానాలు చెప్పిన రాస్ కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్.

**ప్రశ్న:** మామిడి, మిరప పంటలలో తామర పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉంది, నివారణ చర్యలు తెలపండి?

**- మునిశేఖర్‌రెడ్డి, రైతు, రేణిగుంట మండలం**

**ప్రశ్న జవాబు**

**జవాబు:** ప్రస్తుత వాతావరణ ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో తామర పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉండి పంటకు నష్టం కలిగిస్తుంది. దీని నివారణకు డైనోటోఫ్యురాన్ 0.2 నుంచి 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. సమగ్ర సస్యరక్షణలో భాగంగా జీవసంబంధిత మందులైన బవేరియా బేసియాన లేదా వర్టిసీలియం లేఖానీలను లీటర్ నీటికి 5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి.

## రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన శ్రీలంక ప్రతినిధులు



రేణిగుంట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: రేణిగుంట మండల చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని గురువారం శ్రీలంక సెంట్రల్ ప్రావినెన్స్‌కు చెందిన 50 మంది అధికారుల బృందం సందర్శించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన సీనియర్ శాస్త్రవేత్త డా. శ్రీనివాసులు రైతుల అభివృద్ధి, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కోసం గత 30 సంవత్సరాలుగా చేపడుతున్న కార్యక్రమాలు సాధించిన ప్రగతిని శ్రీలంక ప్రతినిధులకు వివరించారు. విత్తనోత్పత్తి, రసాయనాలు లేని ఎరువుల తయారీ (వర్మీకంపోస్టు యూనిట్లు), ఔషధ మొక్కల నర్సరీలు, భూసార పరీక్షలు, మల్బరీ పట్టు పురుగులు, పెరటి కోళ్ళ పెంపకం, వాణిజ్య పంటలపై రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం చేస్తున్న కృషిని విశదీకరించారు. కార్యక్రమంలో శ్రీలంక సెంట్రల్ ప్రోవినెన్స్ జోనల్ డైరెక్టర్ కె.తనుజ హెల్లిరాచ్చి, మాస్టర్ ట్రైనర్లు కె.ఎం.ఎం.డబ్ల్యుబీ గల్కాదువ, జీపీసీ పేరేరా, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీలత, పద్మజ, దివ్య, రాముకుమార్, శ్రీలంక ప్రతినిధుల బృందంతో పాటు రాస్ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

## కేవీకేలో శ్రీలంక అధికారులు

రేణిగుంట, ఏప్రిల్ 18: రేణిగుంట మండల పరిధిలోని చైతన్యపురం వద్ద ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాన్ని శ్రీలంక సెంట్రల్ ప్రావినన్స్ నుంచి 50 మందితో కూడిన అధికా... బృందం గురువారం సందర్శించారు. రాస్ ఆధ్వ... నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను అధ్యయనం ... కేవీకే శాస్త్రవేత్తలు విభాగాల వారీగా చేపడు... వివిధ ప్రదర్శన క్షేత్రాలు శిక్షణ కార్యక్రమాల ...ది వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీలంక అధికా... డాక్టర్ తనూజ హెల్దిరాచి, మాస్టర్ ట్రైనర్లు గుల్కాదువా, సభ్యులు ఫెరీరా, సిబ్బంది పాల్గొన్నారు.



కృషి విజ్ఞాన కేంద్రాన్ని పరిశీలిస్తున్న శ్రీలంక బృందం

ఈనాడు
epaper.eenadu.net

## దేశంలో మరో 114 కృషి విజ్ఞాన కేంద్రాలు

### ఐకార్ డైరెక్టర్ హిమాన్షు పాఠక్

ఈనాడు, హైదరాబాద్: వ్యవసాయరంగ అభివృద్ధితోపాటు రైతులకు విస్తృతమైన సేవలందించేందుకు దేశంలో మరో 114 కృషి విజ్ఞాన కేంద్రాల(కేవీకే)ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి(ఐకార్) డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్ తెలిపారు. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని విస్తరణ విద్యాసంస్థలో శుక్రవారం కేవీకేల వార్షిక కార్యాచరణ ప్రణాళికపై రెండు రోజుల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "దేశంలో కేవీకేలు ప్రారంభించి 50 సంవత్సరాలైంది. అవి వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. మరింత మంది రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి కేవీకే సొంత బ్రాండ్‌ను సృష్టించుకోవాలి" అని తెలిపారు. సదస్సులో మేనేజింగ్ డైరెక్టర్ జనరల్ చంద్రశేఖర్ నార్మ్ డైరెక్టర్ సీహెచ్ శ్రీనివాస్ రావు, వ్యవసాయ సాంకేతిక, పరిశోధన నిర్వహణ సంస్థ(అటారీ) పదో జోన్ డైరెక్టర్ షేక్ మీరా, కేవీకేల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

ehalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises P
No. 52793/1992. Regd. No. L/RN/KAR/48/2024-2026 Eenadu, Karimn

Date : 20/04/2024 EditionName : TELANGANA PageNo : 14